క్లుప్తంగా

తాగునీటి పైపులైన్ నిర్మాణం

ఆత్మకూరురూరల్: వాశిలి ఎస్సీ కాలనీలో తాగునీటి పైపులైన్ నిర్మాణ పనులను శనివారం చేపట్టారు. ఇంటింటికి తాగునీటిని అందించేందుకు నూతన పైపులైన్ నిర్మాణం చేపట్టినట్లు సర్పంచ్ చెలిక రమాహరిబాబు తెలిపారు.

పాఠశాలకు ఫర్నిచర్ వితరణ



వింజమూరు(ఉదయగిరి): వింజమూరు మండలం నల్లగొండ్ల ప్రాథమిక పాఠశాలకు సర్పంచ్ అన్నపురెడ్డి ప్రమీలవెంగళరెడ్డి శనివారం ఫర్నిచర్‌ను వితరణ చేశారు. బీరువా, టేబుల్‌తో పాటు విద్యార్థులకు అవసరమైన విద్యాసామగ్రిని అందజేశారు. హెచ్‌ఎం కందుల మధుసూదన్‌రెడ్డి, ఉపాధ్యాయులు అరుణ, వెంకటరమణమ్మ పాల్గొన్నారు.

గుండె ఆరోగ్యంపై అవగాహన

బిట్రగుంట: వరల్డ్ హార్ట్ డేను పురస్కరించుకుని బోగోలు మండలం కడనూతలలోని రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో గుండె ఆరోగ్యంపై విద్యార్థులకు శనివారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. నెల్లూరు అపోలో ఆస్పత్రికి చెందిన గుండె వైద్యనిపుణురాలు డాక్టర్ షర్మిలినాషీన్ విద్యార్థులకు గుండె ఆరోగ్యం, ఆధునిక జీవనశైలి, ఒత్తిడితో కూడుకున్న జీవనం కారణంగా ఎదురవుతున్న ఇబ్బందులు తదితర అంశాలపై అవగాహన కలిగించారు. గుండెపోటుకు కారణాలు, లక్షణాలు, గుండుపోటు వచ్చిన వెంటనే తీసుకోవాల్సిన చర్యలు, సీపీఆర్ చేసే విధానం, తదితర అంశాలను వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పీవీఎస్‌రెడ్డి, ఏఓ ఆర్వీ రమణారెడ్డి, వివిధ విభాగాధిపతులు, తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్‌కు నివాళి



మర్రిపాడు: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆంధ్ర విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతిని శనివారం నిర్వహించారు. భగత్‌సింగ్ చిత్రపటానికి విద్యార్థి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆంధ్ర విద్యార్థి సంఘ రాష్ట్రాధ్యక్షుడు మల్లవరపు అశోక్‌రెడ్డి, ఆత్మకూరు నియోజకవర్గ కన్వీనర్ మహంత్‌రెడ్డి పాల్గొన్నారు.

మర్రిగుంటలో గ్రామసభ

కొండాపురం: మర్రిగుంటలో సర్పంచ్ దార్ల గోపి ఆధ్వర్యంలో శనివారం గ్రామసభ నిర్వహించారు. స్వర్ణాంధ్ర-2047 కార్యక్రమంలో భాగంగా పంచాయతీ అభివృద్ధికి సంబంధించి 12 అంశాలపై ప్రణాళికలు రూపొందించి పంచాయతీ కార్యదర్శి ప్రదీప్‌కు అందజేసినట్లు సర్పంచ్ తెలిపారు. ఉపసర్పంచ్ బెజవాడ ముఖేష్, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు బట్టేపాడు విద్యార్థులు



ఆత్మకూరురూరల్: మండలంలోని బట్టేపాడు జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినులు రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికయ్యారు. నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో శుక్రవారం జరిగిన జిల్లా స్థాయి రెజ్లింగ్ పోటీల్లో సత్తా చాటి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. వచ్చే నెలలో విజయవాడలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లాకు ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ సందర్భంగా వారిని హెచ్‌ఎం పెంచలయ్యతో పాటు పీడీ వెంకట కృష్ణయ్య శనివారం అభినందించారు.

రూ.1.42కోట్లతో ట్రాన్స్‌కో కార్యాలయాల నిర్మాణం



ఉదయగిరి: ఉదయగిరిలో త్వరలో రూ.1.42 కోట్లతో ట్రాన్స్‌కో ఏఈ, ఏడీఈ, ఈఆర్వో కార్యాలయాల నిర్మాణం చేపట్టనున్నట్లు ఆత్మకూరు ట్రాన్స్‌కో డీఈ శ్రీనివాసులు తెలిపారు. శనివారం ఆయన జాతీయ రహదారి నిర్మాణంలో తొలగించిన ట్రాన్స్‌కో కార్యాలయాలతో పాటు 33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను పరిశీలించారు. కార్యాలయాల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, అన్నీ ఒకే చోట ఉండేలా నిర్మిస్తామని తెలిపారు. ఆయన వెంట ఏడీఈ కోటేశ్వరరావు,ఏఈ శ్రీహరి తదితరులు ఉన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించండి



సోమశిల: సోమశిల ప్రాజెక్ట్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు సర్పంచ్‌లు సహకరించాలని ఎస్సై పీ అనూష కోరారు. శనివారం ఆమె పోలీసు స్టేషన్‌లో సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లోని ఆలయాలు, ప్రార్థన మందిరాల్లో చోరీలను అరికట్టేందుకు సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని కోరారు.



వింజమూరులోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో..



సంగంలోని అభయాంజనేయస్వామి ఆలయంలో..



మర్రిపాడు మండలం రాజుపాళెంలోని శివాలయంలో..



ఆత్మకూరులోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో ..



ఉదయగిరిలోని శివాలయంలో..

చంద్రబాబు పాపాన్ని ప్రక్షాళన చేయాలని...

ఆలయాల్లో వైఎస్సార్‌సీపీ నాయకుల పూజలు

కావలి: తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం పవిత్రతను రాజకీయ దుర్బుద్ధితో అపవిత్రం చేసి అపచారానికి పాల్పడిన సీఎం చంద్రబాబు పాపాన్ని ప్రక్షాళన చేసి సద్బుద్ధిని ప్రసాదించాలని వేడుకుంటూ వైఎస్సార్‌సీపీ నాయకులు కావలి, ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల్లోని ఆలయాల్లో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కావలిలో మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సూచనల మేరకు కావలిలోని కలుగోళ శాంభవి ఆలయంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అమ్మవారికి వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాయకులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కనమర్లపూడి వెంకటనారాయణ, గంధం ప్రసన్నాంజనేయులు, కుందుర్తి కామయ్య, నెల్లూరు వెంకటేశ్వర్‌రెడ్డి, గుడ్లూరు మాల్యాద్రి, వేగూరు చిన్న పుల్లయ్య, పుల్లా శ్రీనివాసులురెడ్డి,కలవకూరు శ్రీనివాసులు, అక్కిలిగుంట మాల్యాద్రి, మన్నెమేల శ్రీనివాసులురెడ్డి, కనుపర్తి రాజశేఖర్, గుర్రం వెంకటేశ్వర్లు,పేరం వెంకటేశ్వర్లు, తలపనేని ప్రభాకర్ నాయుడు, అబ్దుల్లా, షేక్ షాహాల్ హమీద్, తదితరులు పాల్గొన్నారు.

బిట్రగుంట: బోగోలులోని విజయగణపతి ఆలయంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుమల పవిత్రతను దెబ్బతీయాలని కుట్రపన్నిన చంద్రబాబుకు మంచి బుద్ధిని ప్రసాదించాలని వేడుకున్నారు. ఎంపీపీ మేకల సుజాత, జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, వైస్‌ఎంపీపీ కూరపాటి మాధవ రెడ్డి, సర్పంచ్‌లు ఉప్పాల మాచర్ల, శైలజ, ఎంపీటీసీలు ఏకే సుందర్‌రాజు, అమిరిశెట్టి వెంకయ్య, మల్లిమోహన్, మండల యువత అధ్యక్షుడు మేకల శ్రీనివాసులు, నాయకులు తుమ్మల రమణయ్యనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

అల్లూరు: సింగపేట పంచాయతీలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు దండా కృష్ణారెడ్డి, ఇస్కపల్లి పంచాయతీలో వైఎస్సార్‌సీపీ నాయకుడు బీద రమేష్‌బాబు, గ్రద్దగుంట పంచాయతీలో వైఎస్సార్‌సీపీ నాయకులు దాసరి మల్లి ఆధ్వర్యంలో ఆలయాల్లో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. నాయకులు సుధీర్‌రెడ్డి, దాసరి శ్రీహరి, కాపులు పాల్గొన్నారు.



కావలిలోని కలుగోళశాంభవి ఆలయంలో పూజలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఉదయగిరి: స్థానిక శివాలయంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జెడ్పీటీసీ మోది రామాంజనేయులు, పార్టీ మండల కన్వీనర్ జీసీ ఓబులరెడ్డి, జీ శ్రీనివాసరెడ్డి, ఉపసర్పంచ్ ముర్తుజాహుస్సేన్, నేతలు ఆక్కులరెడ్డి, గౌస్‌మొహియుద్దీన్, ఎస్దాని, సలీం, వెంగళరెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

• వింజమూరులోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో వైఎస్సార్‌సీపీ నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నేతలు రేవునూరి శ్రీనివాసరెడ్డి, మద్దూరి లక్ష్మీప్రసాద్‌రెడ్డి, పల్లాల కొండారెడ్డి, మలిరెడ్డి విజయరెడ్డి, బయ్యపురెడ్డి విజయరెడ్డి, రొడ్డా కొండయ్య, కే రామిరెడ్డి, ఆనంగి శ్రీనివాసులు, ప్రసాద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జలదంకి: స్థానిక ఆంజనేయస్వామి, చెన్నకేశవస్వామి ఆలయాల్లో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు తిప్పారెడ్డి ఇందిరమ్మ, వాకా మాధవరెడ్డి, ఇస్కా మదన్‌మోహన్‌రెడ్డి, కోర్శిపాటి రామిరెడ్డి, సురే వెంకటశేషారెడ్డి, వాకా శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు రాఘవేంద్ర, గుమ్మలంపాటి సుబ్బారావు, ఆతిన శ్రీనివాసులు, కమతం సుబ్బారావు పాల్గొన్నారు.

కొండాపురం: మండలంలోని మర్రిగుంటలోని ఆంజనేయస్వామి ఆలయంలో సర్పంచ్ దార్ల గోపి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ విఘ్నేష్, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కలిగిరి: స్థానిక వెంకటేశ్వరస్వామి ఆలయంలో జెడ్పీటీసీ సభ్యుడు పాలూరు మాల్యాద్రిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. మండల యూత్ కన్వీనర్ కోడూరు కృష్ణారెడ్డి, నాయకులు పాలూరు కొండారెడ్డి, బొర్రా మస్తాన్‌రెడ్డి, అక్కెం హజరత్‌రెడ్డి, మూలి రాధాకృష్ణారెడ్డి, నోటి జనార్దన్‌రెడ్డి, మల్లు రియాజ్‌రెడ్డి, రమణారెడ్డి, వేమ నారాయణ, పుల్లా రవి, ఖాజామెయినుద్దీన్, మాలేపాటి ప్రసాద్‌రెడ్డి, పాపన మల్లికార్జున్‌రెడ్డి, చీదర్ల మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

వరికుంటపాడు: ఆంధ్రావారిపల్లెలోని కోదండరామస్వామి ఆలయంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మందలపు తిరుపతినాయుడు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. నాయకులు మాగంటి శ్రీనివాసులు, రాయవరపుమధు, ఆవులయ్య, డీ చెన్నారాయుడు, డీ యర్రా ఓబయ్య, మురళీకృష్ణారెడ్డి, కే ప్రతాప్‌రెడ్డి, ఏ తేజారెడ్డి, చెన్నకేశవులు, రత్నం, తదితరులు పాల్గొన్నారు.

దుత్తలూరు: మండలంలోని నందిపాడులోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. భైరవరంలోని వినాయకస్వామి ఆలయంలో స్థానిక నాయకులు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కండ్లగుంట వెంకటరెడ్డి, మౌద్ల శ్రీనివాసులు, ఉండేలా దశరథ రామిరెడ్డి, ఓబుల్‌రెడ్డి, నల్లబోతుల అశోక్, సింగవరపు గంగాధర్, బంక వెంగళరెడ్డి, కంభం వినయ్, కే శ్రీనివాసులు, వెంకటయ్య, పుల్లారెడ్డి, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆత్మకూరు: మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి సూచనలతో పట్టణంలోని జేఆర్‌పేటలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్టీ నాయకులు డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య కొండా వెంకటేశ్వర్లు,, నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, కౌన్సిలర్ షేక్ మహబూబ్‌బాషా, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, ముజీబ్, ఉల్సా పెంచలయ్య, వెంగళరెడ్డి, ఎస్ ప్రతాప్, వెంకటేశ్వర్లు, జమ్రు, సిద్ధం శ్రీనివాసులు, సిరివెళ్ల శ్రీనివాసులు, ఏఎస్‌పేట ఎంపీపీ బి పద్మజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మర్రిపాడు: మండలంలోని రాజుపాళెంలోని శివాలయంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాయకులు యల్లంరాజు కృష్ణంరాజు, యల్లంరాజు మదన్, పూసుపాటి కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

చేజర్ల: మండలంలోని యనమదలలోని చింతాలమ్మ ఆలయంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు రవిరెడ్డి, ఆదూరుపల్లిలోని రామాలయంలో జెడ్పీటీసీ పీర్ల పార్థసారథి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సంగం: సంగంలోని అభయ వీరాంజనేయస్వామి ఆలయంలో వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షుడు ఊటుకూరు జనార్దన్‌రెడ్డి, అన్నారెడ్డిపాళెంలోని చెన్నకేశవస్వామి ఆలయంలో మండల కన్వీనర్ పులగం శంకర్‌రెడ్డి, సిద్దీపురం, దువ్వూరు, గాంధీజనసంఘంలోని ఆంజనేయస్వామి ఆలయాల్లో గుండాల బాలచంద్రారెడ్డి, సూరి మదన్‌మోహన్‌రెడ్డి, సర్పంచ్ మానికల చందన్‌కుమార్, ఉడ్‌హౌస్‌పేట, మర్రిపాడులోని చెన్నకేశవస్వామి ఆలయాల్లో కత్తెపల్లి ప్రకాష్‌రావు, ఎంపీటీసీ సభ్యులు ముడి మల్లికార్జునరెడ్డి, సర్పంచ్ మారుబోయిన సురేష్, మక్తాపురంలోని రామాలయంలో ఫణికుమార్‌రెడ్డి, కొరిమెర్లలో ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో రాంబాబు, రమేష్, నెల్లూరు కోటారెడ్డి, శ్రీనివాసులు, షేక్ కరిముల్లా పాల్గొన్నారు.



చేజర్ల మండలం ఆదూరుపల్లి రామాలయంలో ..



అల్లూరు మండలం సింగపేటలో..



అల్లూరు మండలం ఇస్కపల్లిలో..



కొండాపురం: మర్రిగుంటలోని ఆంజనేయస్వామి ఆలయంలో..



జలదంకిలోని చెన్నకేశవస్వామి ఆలయంలో..



దుత్తలూరు: నందిపాడులోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో..



బోగోలులోని విజయగణపతి ఆలయంలో..



జలదంకిలోని ఆంజనేయస్వామి ఆలయంలో..



కలిగిరిలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో..



వరికుంటపాడు మండలం ఆంధ్రావారిపల్లెలో..

పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించాలి

• ఎస్పీ కృష్ణకాంత్

ఉదయగిరి/వరికుంటపాడు: పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించాలని ఎస్పీ జీ కృష్ణకాంత్ పోలీసు అధికారులను ఆదేశించారు. వింజమూరు, ఉదయగిరి, వరికుంటపాడు పోలీస్ స్టేషన్లతో పాటు ఉదయగిరి సర్కిల్ కార్యాలయాన్ని శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి పోలీసు సిబ్బందికి సూచనలు చేశారు. అసాంఘిక శక్తులపై నిరంతరం నిఘా ఉంచాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే శక్తులపై కఠిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. స్టేషన్‌కు వచ్చే బాధితుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించి వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసు కోవాలన్నారు. విధుల్లో అలసత్వం వహి స్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట ఎస్‌బీ డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ ఎన్ వెంకట్రావు ఉన్నారు.



ఉదయగిరి సర్కిల్ కార్యాలయాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ కృష్ణకాంత్

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

మర్రిపాడు: మండల పరిధిలోని జాతీయ రహదారిపై జరిగే ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎస్పీ కృష్ణకాంత్ మండల పోలీసులకు సూచించారు. మర్రిపాడు పోలీస్‌స్టేషన్‌ను శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించి పోలీసు సిబ్బందితో మాట్లాడారు. నేరాల నియంత్రణలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఆయన వెంట స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

సమన్వయంతో లక్ష్యాలను సాధించాలి

వరికుంటపాడు: మండలాధికారులు సమన్వయంతో నూరుశాతం లక్ష్యాల సాధనకు కృషిచేయాలని కందుకూరు డీఎల్డీఓ పద్మజ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ మల్లికార్జునతో కలిసి పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో శనివారం ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పక్కాగృహాల నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. గ్రామాల్లోని లబ్ధిదారులను గుర్తించి నిర్మాణాలు చేపట్టేలా అవగాహన కల్పించాలన్నారు. బ్యాంకర్లతో సమావేశం నిర్వహించి లింకు డాక్యుమెంట్ల ద్వారా లబ్ధిదారులకు రుణాల మంజూరుకు కృషి చేయాలని ఎంపీడీఓకు సూచించారు. లేఅవుట్లలో మౌలిక వసతులు కల్పించాలన్నారు. పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఇన్‌చార్జి ఈఓపీఆర్డీ సికిందర్, గృహనిర్మాణ శాఖ, సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో సమీక్షిస్తున్న డీఎల్డీఓ పద్మజ

క్రీడల్లో సంగం విద్యార్థుల సత్తా



టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు



రగ్బీ, ఫెన్సింగ్ పోటీలకు ఎంపికైన మర్రిపాడు విద్యార్థులు

సంగం: జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ పోటీల్లో సంగం మండల విద్యార్థులు సత్తా చాటి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. తరుణవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన టీ మేఘన, డీ సౌమ్య రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం శ్రీనివాసులు తెలిపారు. అలాగే మర్రిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన లక్ష్మీప్రియ అండర్-14 రగ్బీ పోటీలకు, ఎం హిమబిందు అండర్-17 ఫెన్సింగ్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం నరసింహమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, పీడీలు శనివారం ప్రత్యేకంగా అభినందించారు.

భూఆక్రమణపై వినతి

సోమశిల: తాను సాగుచేసుకుంటున్న భూమిని కొందరు ఆక్రమించారని, తనకు న్యాయం చేయాలని అనంతసాగరం మండలం రేవూరు గ్రామానికి చెందిన కట్టా కృష్ణారావు తహసీల్దార్ వీరవసంతరావును శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామంలోని సర్వే నంబర్ 621లో ఉన్న 3.15 ఎకరాల భూమిని తాను సాగుచేసుకుంటుండగా, అందులోని 80 సెంట్లను గ్రామానికి చెందిన వ్యక్తులు ఆక్రమించారని విన్నవించారు. దీనిపై విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కలిగిరి: కలిగిరి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో ఆదివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ దినేష్‌కుమార్ శనివారం తెలిపారు. ఆర్డీఎస్ఎస్ కొత్త పరికరాల ఏర్పాటు చేస్తున్న కారణంగా ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని చెప్పారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఏటి కాలువకు మరమ్మతులు చేపట్టాలి



మాట్లాడుతున్న రైతు సంఘ నాయకులు

ఆత్మకూరు: సోమశిల ఉత్తర కాలువ జలాలను ఆత్మకూరు చెరువుకు అందించే ఏటి కాలువకు మరమ్మతులు చేపట్టాలని రైతు సంఘం నాయకులు కోరారు. శనివారం వారు ఏటి కాలువను పరిశీలించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడారు. ఆత్మకూరు చెరువు కింద సుమారు ఆరు వేల ఎకరాలకుపైగా ఆయకట్టు ఉందన్నారు. ఆత్మకూరు చెరువుకు ఉత్తరకాలువ జలాలను అందజేసే ఏటి కాలువ పూర్తిగా ధ్వంసమైందన్నారు. పలుచోట్ల కంపచెట్లు పెరిగిపోయి సాగునీరు సజావుగా అందే పరిస్థితి లేదన్నారు. ఈ విషయాన్ని గతంలోనే మంత్రి ఆనం దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. రబీ సీజన్ ప్రారంభమవుతున్న దృష్ట్యా ఏటి కాలువ దుస్థితిని మంత్రి పరిశీలించి మరమ్మతులు చేయించాలని డిమాండ్ చేశారు. జిల్లా కౌలు రైతు సంఘం ఉపాధ్యక్షుడు లక్ష్మీపతి, మండల కార్యదర్శి లక్కు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

చెరువుల ఆక్రమణదారులపై చర్యలు చేపట్టండి

• ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్

ఉదయగిరి: నియోజకవర్గంలోని ఆక్రమణలకు గురైన చెరువులపై ప్రత్యేక దృష్టి సారించి ఆక్రమణదారుల చెర నుంచి విడిపించాలని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన నెల్లూరులోని తన క్యాంపు కార్యాలయంలో పంచాయతీ, ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గత ప్రభుత్వంలో ప్రారంభించి పూర్తవని ఇరిగేషన్ పనులు వివరాలను ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువుల పరిరక్షణ బాధ్యత అధికారులపై ఉందన్నారు. భావితరాల కోసం ఇరిగేషన్ చెరువులు కాపాడాలన్నారు. వర్షకాలం వస్తున్నందున బలహీనంగా ఉన్న చెరువుల కట్టలను పటిష్టం చేయాలన్నారు. గండిపాళెం గేట్ల పనితీరుపై ఆరా తీశారు. గుండెమడకల రిజర్వాయర్ పనులు, వెలుగొండ రిజర్వాయర్, సోమశిల హైలెవల్ కాలువ ఫేజ్-2 పనులను అడిగి తెలుసుకున్నారు. ఇరిగేషన్ మంత్రితో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. చెరువుల్లోని మట్టి అక్రమంగా తరలించకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇరిగేషన్ శాఖకు చెందిన ఆత్మకూరు ఈఈ వెంకటేశ్వర్లు, ఉదయగిరి, వింజమూరు డీఈలు చంద్రమౌళి, రమణారావు, ఏఈలు వెంకటసుబ్బయ్య, వేణు, సురేష్, మహేంద్ర, పంచాయతీరాజ్‌శాఖకు చెందిన కావలి ఈఈ వేణుగోపాల్, ఉదయగిరి డీఈలు మణికుమార్, విశ్వేశ్వరరావు, ఏఈలు పాల్గొన్నారు.



ఇరిగేషన్ అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే సురేష్

గృహాలను త్వరితగతిన నిర్మించుకోండి

మర్రిపాడు: ప్రభుత్వ గృహాలను త్వరితగతిన నిర్మించుకోవాలని మండల హౌసింగ్ ప్రత్యేకాధికారి, తెలుగుగంగ ప్రాజెక్ట్ డిప్యూటీ కలెక్టర్ రాజారమేష్ ప్రేమ్‌కుమార్ లబ్ధిదారులకు సూచించారు. మర్రిపాడులో జూనియర్ కళాశాల సమీపంలో ఉన్న లేఅవుట్‌లో హౌసింగ్ ఏఈ రవి అధ్యక్షతన మన ఇల్లు-మన గౌరవం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్ మాట్లాడారు. జనవరిలోగా గృహ నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని, లేని పక్షంలో రద్దు అవుతాయని తెలిపారు. ఎంపీడీఓ పరిమి నాగమణి, సర్పంచ్ బీబీజాన్, ఉపసర్పంచ్ గంగవరపు చెన్నప్పనాయుడు పాల్గొన్నారు.



మర్రిపాడు: మాట్లాడుతున్న డిప్యూటి కలెక్టర్

చేజర్ల: మండలంలోని ఆదూరుపల్లిలో ఉన్న లేఅవుట్‌ను డీఆర్డీఏ పీడీ, మండల హౌసింగ్ ప్రత్యేకాధికారి సాంబశివారెడ్డి పరిశీలించారు. గృహలబ్ధిదారులతో సమావేశమై మార్చి నెలాఖరులోగా గృహ నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని సూచించారు. హౌసింగ్ ఏఈ ప్రకాశ్, ఏపీఎం సుజన పాల్గొన్నారు.

ఆత్మకూరురూరల్: బోయలచిరివెళ్ల సచివాలయం, బట్టేపాడులోని లేఅవుట్లలో మన ఇల్లు-మనగౌరవం కార్యక్రమం జరిగింది. బట్టేపాడులో తహీల్దార్ సుధీర్, బోయలచిరివెళ్లలో ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్ పాల్గొని లబ్ధిదారులకు గృహ నిర్మాణాలపై అవగాహన కల్పించారు. హౌసింగ్ ఏఈ శరత్, బోయలచిరివెళ్ల, బట్టేపాడు సర్పంచ్‌లు బొలిగర్ల వెంకటేశ్వర్లు, చినచెంచయ్య, పంచాయతీ కార్యదర్శులు రేవూరు అంకయ్య, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు: మున్సిపల్ పరిధిలోని నెల్లూరుపాళెం, పమిడిపాడులోని లేఅవుట్లలో గృహ లబ్ధిదారులతో కమిషనర్ గంగా ప్రసాద్ సమావేశం నిర్వహించారు. త్వరితగతిన నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని సూచించారు. హౌసింగ్ ఏఈ ఎండీ అబ్దుల్ జమీల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కలిగిరి: కలిగిరిలో నిర్వహించిన మన ఇల్లు-మన గౌరవం కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి, ఫిషరీస్ జేడీ ఎం నాగేశ్వరరావు పాల్గొని గృహ లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. మార్చిలోగా గృహ నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని సూచించారు. ఇన్‌చార్జి ఎంపీడీఓ సురేష్, హౌసింగ్ ఏఈ వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ పాలూరు కొండారెడ్డి, పంచాయతీ కార్యదర్శి చెంచుకృష్ణారెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ బిజ్జం కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వరికుంటపాడు: వరికుంటపాడులో జరిగిన మన ఇల్లు- మన గౌరవం కార్యక్రమంలో ఎంపీడీఓ ఎస్ మల్లికార్జునరావు పాల్గొన్నారు. గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.

ఉదయగిరి: గండిపాళెం, గంగిరెడ్డిపల్లి లేఅవుట్లలో గృహ లబ్ధిదారులతో మండల ప్రత్యేకాధికారిణి, డిప్యూటీ కలెక్టర్ పద్మావతి సమావేశమయ్యారు. ప్రభుత్వ గృహ నిర్మాణాలకు సహకారాన్ని అందజేస్తుందని తెలిపారు. మార్చిలోగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని సూచించారు. హౌసింగ్ ఏఈ రామకృష్ణ, ఎంపీడీఓ శ్రీనివాసరాజు, పంచాయతీ కార్యదర్శులు కరీముల్లా, నాగూర్‌బీ పాల్గొన్నారు.